పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీ దోస్తీ



హైదరాబాద్ పెన్ పవర్:ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నాయని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరే బీజేపీకి బీఆర్ఎస్ పరోక్షంగా మద్దతిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని విమర్శించారు.

- మిగతా 4లో...


# శభాష్ తహశీల్దార్..!

## నిజాంపేట్ సర్వే నెం.233/21 ప్రభుత్వ స్థలం ఆక్రమణ కూల్చివేత..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రభుత్వ భూమి ఆక్రమించి, అక్రమంగా నిర్మించిన బేస్మంట్ నిర్మాణాన్ని తహశీల్దార్ దగ్గరుండి కూల్చివేతలు చేపట్టారు.. సోమవారం పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు తహశీల్దార్ తీవ్రంగా స్పందించారు.. బాచుపల్లి మండలం నిజాంపేట్ సర్వే నెంబర్ 233/21 ప్రభుత్వ భూమి సాయినాథ్ నగర్ కాలనీలో సుమారు 1150 గజాల స్థలంలో.. అక్రమార్కులు ఆదివారం నిర్మాణ పనులు చేపడుతుండగా కాలనీ వాసులతో కలిసి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.. ఆదివారం సెలవుదినం కావడం కబ్జాదారుల అనువైన సమయాన్ని ఎంచుకుని నిర్మాణ పనులు ప్రారంభించారు.. అత్యంత ఖరీదైన భూమి కబ్జాకు గురవుతుందనే ఆవేదనతో స్థానికులు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి, తహశీల్దార్ పూల్‌సింగ్‌కు సమాచారం చేర వేశారు.. దీతో ఆదివారం సెలవుదినం అయినప్పటికీ అటు ఉన్నతాధికారులు, ఇటు స్థానిక తహశీల్దార్ పూల్‌సింగ్ స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను చర్యలకు ఆదేశించారు.. ఆదివారం వెంటనే ఆర్‌ఐ కబ్జా స్థలం వద్దకు చేరుకుని పనులు నిలిపి వేసే ప్రయత్నం చేయగా..! కబ్జాదారులు ఆర్‌ఐతో అధికారి అన్న గౌరవం లేకుండా వ్యవహరిస్తూ, బరితెగించి పనులు కొనసాగించడాన్ని తహశీల్దార్ పూల్‌సింగ్ దృష్టికి తీసుకెళ్ళారు..




-2లో



నిజాంపేట్ సర్వే నెం.233/21 ప్రభుత్వ స్థలం కబ్జాలు రెవెన్యూ కూల్చివేత..

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

- మేడ్చల్ జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట్ ప్రభుత్వ స్థలంలో కూల్చివేతలు..
- తహశీల్దార్ పూల్‌సింగ్ సమక్షంలో ఆర్ఐ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది చర్యలు..
- సంబంధిత ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టమని ఆర్ఐని ఆదేశించిన తహశీల్దార్..
- కూల్చివేతలు చేపట్టిన అధికారులు.. కేసులు నమోదు లేకపోవడంపై స్థానికులు అసంతృప్తి..
- సంబంధిత కబ్జా సలానికి రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటుకి ఆలస్యం చేయవద్దని డిమాండ్..

## ఆకుల సతీష్.. ప్రజావాణిలో
# పలు ఫిర్యాదులు..

### భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్..



మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్, నిజాంపేట్ మాజీ మేయర్..

-3 లో

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో నిజాంపేట్ సాయినాథ్ కాలనీ వాసులతో సతీష్ ఫిర్యాదు..
- నిజాంపేట్ మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఆకుల సతీష్ అర్జీ..
- అధికారులు వద్దన్నా వినకుండా అక్రమ నిర్మాణం చేపట్టిన కల్వకుంట్ల కన్నారావుపై కేసుకు డిమాండ్..
- జగద్గిరిగుట్ట బస్‌డిపోకు 10 ఎకరాలు కేటాయింపుకై సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు..
- రాత్రిపూట 40 బస్సులు పార్కింగ్ సమస్యతో ఇబ్బందిపై అదనపు కలెక్టర్‌కి వివరించిన సతీష్..
- వసతులు లేక ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్, బస్సులోనే బస దుర్భరం..

## ప్రజావాణి ఫిర్యాదులు.. సత్వరమే పరిష్కరించండి..

- సంబంధిత జిల్లా అధికారులతో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- సోమవారం ప్రజావాణిలో 57 అర్జీలను స్వీకరించిన అధికారులు..
- వినతులపై చేపట్టిన చర్యలను వివరంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు..



-4 లో

# కేసీఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే.. రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉంది



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చైనా ఫోన్‌తో పోల్చిన కవిత
- చైనా ఫోన్ చూడటానికే బాగుంటుంది, సరిగ్గా పని చేయదన్న కవిత
- ఏ కులంలో ఎంత జనాభా ఉందో లెక్కలు బయట పెట్టడం లేదని విమర్శ
- బీసీ సంఘాలు తెలంగాణ పోరాటం తరహా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు

-4 లో

# శభాష్ తహశీల్దార్..!




## నిజాంపేట్ సర్వే నెం.233/21 ప్రభుత్వ స్థలం ఆక్రమణ కూల్చివేత..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రభుత్వ భూమి ఆక్రమించి, అక్రమంగా నిర్మించిన బేస్మెంట్ నిర్మాణాన్ని తహశీల్దార్ దగ్గరుండి కూల్చివేతలు చేపట్టారు.. సోమవారం పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు తహశీల్దార్ తీవ్రంగా స్పందించారు.. బాచుపల్లి మండలం నిజాంపేట్ సర్వే నెంబర్ 233/21 ప్రభుత్వ భూమి సాయినాథ్ నగర్ కాలనీలో సుమారు 1150 గజాల స్థలంలో.. అక్రమార్కులు ఆదివారం నిర్మాణ పనులు చేపడుతుండగా కాలనీ వాసులతో కలిసి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.. ఆదివారం సెలవుదినం కావడం కబ్జాదారుల అనువైన సమయాన్ని ఎంచుకుని నిర్మాణ పనులు ప్రారంభించారు.. అత్యంత ఖరీదైన భూమి కబ్జాకు గురవుతుందనే ఆవేదనతో స్థానికులు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి, తహశీల్దార్ పూల్‌సింగ్‌కు సమాచారం చేరవేశారు.. దీతో ఆదివారం సెలవుదినం అయినప్పటికీ అటు ఉన్నతాధికారులు, ఇటు స్థానిక తహశీల్దార్ పూల్‌సింగ్ స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను చర్యలకు ఆదేశించారు.. ఆదివారం వెంటనే ఆర్ఐ కబ్జా స్థలం వద్దకు చేరుకుని పనులు నిలిపి వేసే ప్రయత్నం చేయగా..! కబ్జాదారులు ఆర్ఐతో అధికారి అన్న గౌరవం లేకుండా వ్యవహరిస్తూ, బరితెగించి పనులు కొనసాగించడాన్ని తహశీల్దార్ పూల్‌సింగ్ దృష్టికి తీసుకెళ్ళారు..



నిజాంపేట్ సర్వే నెం.233/21 ప్రభుత్వ స్థలం కబ్జాలు రెవెన్యూ కూల్చివేత..

- మేడ్చల్ జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట్ ప్రభుత్వ స్థలంలో కూల్చివేతలు..
- తహశీల్దార్ పూల్‌సింగ్ సమక్షంలో ఆర్ఐ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది చర్యలు..
- సంబంధిత ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టమని ఆర్ఐని ఆదేశించిన తహశీల్దార్..
- కూల్చివేతలు చేపట్టిన అధికారులు.. కేసులు నమోదు లేకపోవడంపై స్థానికులు అసంతృప్తి..
- సంబంధిత కబ్జా సలానికి రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటుకి ఆలస్యం చేయవద్దని డిమాండ్..

EXCLUSIVE ఎఫెక్ట్

## సోమవారం తహశీల్దార్ సమక్షంలో కూల్చివేతలు..

ఆదివారం కబ్జాదారులు ఆర్ఐతో ప్రవర్తించిన తీరును తహశీల్దార్ పూల్‌సింగ్ సీరియస్‌గా తీసుకున్నారు.. దీనికి తోడు పత్రికల్లో వచ్చిన ప్రత్యేక కథనాలకు స్పందించిన ఆయన సోమవారం ఆర్ఐతో వెళ్ళి అక్రమ బేస్మెంట్ నిర్మాణాలు కూల్చివేశారు.. కబ్జాదారులు తమకు పత్రాలు ఉన్నాయని ప్రస్తావించగా, ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్ పత్రాలు ఎలా ఉంటాయని..? సంబంధిత సర్వే నెం.233/21 నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ స్థలం అంటూ తహశీల్దార్ పూల్‌సింగ్ పేర్కొన్నారు.. వెంటనే స్థానిక ఆర్ఐతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టాలని తహశీల్దార్ ఆదేశించారు.. ఎప్పటికప్పుడు నిఘా పట్టాల్సిందిగా రెవెన్యూ ఫీల్డ్ సిబ్బందికి సూచించారు..

తహశీల్దార్ పూల్‌సింగ్ సమక్షంలో రెవెన్యూ సిబ్బంది కూల్చివేతలు..




## నిషేధిత జాబితా భూముల రిజిస్ట్రేషన్‌లు..

రిజిస్ట్రేషన్ శాఖలోనే నిషేధించి నట్లు చూపిస్తున్నప్పటికీ, సంబంధిత భూములు యథేచ్ఛగా రిజిస్ట్రేషన్‌లు చేయడం గమనార్హం.. నిషేధిత జాబితా అంటేనే విలువలేదా..? లేక రిజిస్ట్రార్‌ల చేతివాటానికి నిదర్శనమా..? తెలియదు కానీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వేలకోట్లు విలువచేసే ఖరీదైన ప్రభుత్వ భూములపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం, కలెక్టర్ నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తుంది.. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అప్రమత్తంతో వ్యవహరించి, నిషేధిత జాబితాలో ఉన్న భూములు రిజిస్ట్రేషన్‌లు జరగకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..

బాచుపల్లి తహశీల్దార్ పూల్‌సింగ్‌తో రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని, కబ్జాదారుల వాగ్వాదం..




దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 22ఏ ప్రకారం 353.35 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ..! పలుకుబడి కలిగిన బడాబాబులకు ధారాదత్తం చేస్తూ..! 2022 నుండి 2023 అక్టోబర్ వరకు సుమారు 200-00 ఎకరాల పైచిలుకు ధరణీ రిజిస్ట్రేషన్‌లతో రెవెన్యూ అధికారులే అప్పగించారు.. ఆతర్వాత 2024 జనవరి 8న 227 ప్రభుత్వ స్థలంలోని సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు 4 సొసైటీ ప్లాట్‌లు విక్రయించి కోర్టు ఖర్చుల కోసం అంటూ, రూ.3 కోట్లు జమచేసుకున్నారని సభ్యుల నుండి ఆరోపణలు వచ్చాయి.. అదే తరహాలో నిజాంపేట్ సర్వే నెం.233/21 ప్రభుత్వ భూమి కూడా నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ..! రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని బాచుపల్లి తహశీల్దార్‌కి కబ్జాదారులు చూపించడం విశేషం..








మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్, నిజాంపేట్ మాజీ మేయర్..

# ఆకుల సతీష్.. ప్రజావాణిలో పలు ఫిర్యాదులు

## భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్..

గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద..! 2019 ఎంపీ ఎన్నికల్లో బస్ డిపో ఏర్పాటు చేస్తామని ఎన్నికల తర్వాత హామీ మర్చిపోయారని సతీష్ విమర్శించారు.. జగద్గిరిగుట్ట ప్రజలకు ట్రాఫిక్ నరకంతో రాత్రిపూట పార్కింగ్‌లో ఉన్న 40 బస్సులు డ్రైవర్లు బాధలు వర్ణనాతీతం. కావున తక్షణమే కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని అరుణ్ రావు, కవితా రెడ్డి పాండు తదితరులు పాల్గొన్నారు..



నిజాంపేట్ భూ కబ్జాలు, పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన టీమ్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.. నిజాంపేట్ సర్వే నెంబర్ 233/21 ప్రభుత్వ భూమి సుమారు 1100 గజాల కబ్జాపై మొదట కలెక్టర్‌కి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. నిజాంపేట్ సాయినాథ్ కాలనీ ప్రజలతో కలిసి మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఇతర నాయకులు ఫిర్యాదు చేసినట్లు సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణం చేపడుతూ..! చివరికి అధికారులు వద్దన్నా వినకుండా, బరితెగించి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టిన కల్వకుంట్ల కన్నారావు కంచర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, సతీష్ డిమాండ్ చేశారు.. సదరు ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్‌ను, అడిషన్ కలెక్టర్‌ను సతీష్ కోరారు.. బాచుపల్లి ఎమ్మార్వో తక్షణమే మార్చాలని ఆయన డిమాండ్ చేశారు..


- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో నిజాంపేట్ సాయినాథ్ కాలనీ వాసులతో సతీష్ ఫిర్యాదు..
- నిజాంపేట్ మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఆకుల సతీష్ అర్జీ..
- అధికారులు వద్దన్నా వినకుండా అక్రమ నిర్మాణం చేపట్టిన కల్వకుంట్ల కన్నారావుపై కేసుకు డిమాండ్..
- జగద్గిరిగుట్ట బస్‌డిపోకు 10 ఎకరాలు కేటాయింపుకై సతీష్ ప్రజావాణిలో ఫిర్యాదు..
- రాత్రిపూట 40 బస్సులు పార్కింగ్ సమస్యతో ఇబ్బందిపై అదనపు కలెక్టర్‌కి వివరించిన సతీష్..
- వసతులు లేక ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్, బస్సులోనే బస దుర్భరం..



జగద్గిరిగుట్ట బస్టాండులో నైట్ హాల్ట్ బసులు..



ఆర్టీసీ బస్సు డ్రైవర్ కండక్టర్లకు వసతులు లేక బస్సులోనే మకాం..



### జగద్గిరిగుట్ట బస్ డిపోకి 10 ఎకరాలు కేటాయించండి: ఆకుల సతీష్..

తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వివిధ జిల్లాల నుంచి బ్రతుకు తెరువు కోసం వచ్చి, జగద్గిరిగుట్టలో నివసస్తున్న ప్రజల కోసం ప్రతిరోజు 80 బస్సులు రావడంతో పాటు..! రాత్రిపూట 40 బస్సులు స్టేయింగ్‌కై పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడడంపై..! ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు ఎక్కడ లేకుండా, నిర్మాణాలు జరగడం.. లోకల్ జిల్లా బస్సుల ట్రాఫిక్ రద్దీతో..! ప్రతిరోజు ప్రజలు నరకం చూస్తున్నారని సతీష్ వాపోయారు... కావున జగతిగిరి గుట్ట బస్ డిపో కోసం హెచ్ఎంటికి చెందిన సర్వే నెంబర్ 50లో 10 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని..! అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం నుండి బస్టాండ్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని సతీష్ ఫిర్యాదులో కోరారు,.

# ప్రజావాణి ఫిర్యాదులు.. సత్వరమే పరిష్కరించండి..





ప్రజావాణిలో ప్రజల దరఖాస్తులను స్వీకరిస్తున్న విజయేందర్ రెడ్డి..

- **సంబంధిత జిల్లా అధికారులతో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..**
- **సోమవారం ప్రజావాణిలో 57 అర్జీలను స్వీకరించిన అధికారులు..**
- **వినతులపై చేపట్టిన చర్యలను వివరంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రజావాణిలో అందజేసే వినతులు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 57 ) ఫిర్యాదులు అందాయన్నారు.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.. వినతులపై చేపట్టిన చర్యలను

వివరణాత్మకంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీ దోస్తీ

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అని అన్నారు

బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటి సారిగా తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహించామని చెప్పారు. కులగణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామన్నారు. బీఆర్ఎస్ లో కేటీఆర్ , కవిత, హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందన్నారు మహేశ్ కుమార్ గౌడ్. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఫాంహౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్ లో సేద తీరుతున్నారని ఫైర్ అయ్యారు మహేశ్ కుమార్ .

# కేసీఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే.. రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉంది

**హైదరాబాద్ పెన్ పవర్:** కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే... రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందని విమర్శించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఐఫోన్ కు, చైనా ఫోన్ కు ఎంత తేడా ఉంటదో... కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉందన్నారు .జగిత్యాలలో మీడియాతో మాట్లాడిన కవిత.. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది... కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాయ మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని రేవంత్ రెడ్డి బురిడీ కొట్టారని విమర్శించారు. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదన్నారు కవిత. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని.. కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంటును తప్పుదోవపట్టించారని చెప్పారు.

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో బిల్లు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు కవిత. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందన్నారు. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ పై అక్కసుతో మేడిగడ్డ

ప్రాజెక్టును వినియోగించడం లేదన్నారు. రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారు.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు కవిత.

# హైదరాబాద్‌లో ఆల్ టైం హైకి బంగారం ధరలు.. దూసుకుపోయిన తులం ధర..



**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం ధరలు ఎక్కడా తగ్గట్లేదు. కాస్తైనా తగ్గితే కొందాం.. అని వేచి చూస్తున్న వాళ్లెవరకీ అందనంత ఎత్తులో కూర్చుంది గోల్డ్. సోమవారం (ఫిబ్రవరి 10) హైదరాబాద్ లో ఆల్ టైమ్ హై కి చేరుకుంది. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.79,800 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ 87,060 రూపాయలకు చేరుకుంది.

ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచి ఈ పది రోజుల్లోనే 3 శాతం పెరిగి ఆల్ టైమ్ హైకి చేరుకుంది. ఈ నెల స్టార్టింగ్ లో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.77,450 ఉండగా, 24 క్యారెట్ల బంగారం 84,490 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.దేశ వ్యాప్తంగా ఉన్న ధరల ప్రభావంతో హైదరాబాద్ లో గోల్డ్ ధరలు పెరుగుతున్నాయి. ముంబై, ఢిల్లీ, బెంగళూర్ తదితర ప్రధాన నగరాలలో కూడా బంగారం ధరలు మండుతూనే ఉన్నాయి.

మల్టీ కమోడిటీ ఎక్స్ చేంజ్ (%వీజశ%) లో ఏప్రిల్ నెల 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ (కాంట్రాక్ట్స్) 85,384 దగ్గర ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న ధరల ఆధారంగా కమోడిటీ ఫ్యూచర్స్ ఉంటాయి.

బంగారం పెరుగుదలకు కారణం:


బంగారం నిరంతరాయంగా పెరగటానికి కారణం అంతర్జాతీయంగా ఉన్న అనిశ్చితే. ట్రంప్ వివిధ దేశాలపై టారిఫ్ లు (పన్నులు) విధిస్తానని ప్రకటించడంతో అంతర్జాతీయ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని దేశాలపై టారిఫ్ లు విధించి మళ్లీ వాయిదా వేశారు. తాజాగా స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం పన్ను విధించునున్నట్లు వార్తలు రావడంతోమరోసారి అంతర్జాతీయంగా అన్ సర్టైనిటీ మొదలయ్యింది.

బంగారంపై పెరుగుతున్న పెట్టుబడులు:

అంతర్జాతీయంగా ఉన్న అనిశ్చితి కారణంగా మార్కెట్లలో పెట్టుబడులు తగ్గించడం, లేదంటే అమ్ముకోవడం జరుగుతూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో స్థిరమైన రిటర్న్ ఇచ్చే గోల్డ్ లేదా గోల్డ్ బాండ్స్ లో పెట్టుబడి పెట్టడం ఉత్తమమని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. దీంతో బంగారంపై పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా గోల్డ్ నిల్వలు పెంచుకుంటోంది. దీంతో బంగారం ధరలు వరుసగా పెరుగుతూ ఆల్ టైమ్ హై కి చేరుకున్నాయి.

# సన్యాసం తీసుకున్న కొన్నాళ్లకే తీవ్ర వివాదం.. ఆ పదవికి రాజీనామా..





**హైదరాబాద్ పెన్ పవర్:**మమతా కులకర్ణి.. ఒకప్పుడు హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. బాలీవుడ్ సినిమాలతో పాటు తెలుగులోనూ నటించి ఎంతో మంది ప్రేక్షలను సొంతం చేసుకుంది. ఆ తర్వాత కొన్నాళ్లు సినిమాలకు, మీడియాకు దూరంగా ఉండిపోయింది. ఈ మధ్యే మహాకుంభమేళా వేదికగా సన్యాసం తీసుకుని అందరినీ ఆశ్చర్య పరిచింది. తమ అందాల తార సన్యాసం తీసుకోవడంతపై దేశ వ్యాప్తంగా ఉన్న అభిమానుల్లో ఆ మధ్య పెద్ద చర్చే జరిగింది. తాజాగా తన పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించడం మరోసారి చర్చకు దారితీసింది.

కిన్నర్ అఖాడా మహామండలేశ్వర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మమతా కులకర్ణి ప్రకటించింది. మహా కుంభమేళాలో సన్యాసం తీసుకున్న అనంతరం మమతా కులకర్ణిని మహామండలేశ్వర్ ను చేస్తూ మహా మండలేశ్వర్ లక్ష్మీనారాయణ్ త్రిపాఠి నిర్ణయం తీసుకున్నారు. అప్పటి నుంచి వివాదం తలెత్తింది. హీరోయిన్ కు మహామండలేశ్వర్ పదవి ఎలా ఇస్తారని కిన్నర్ అఖారా వ్యవస్థాపకుడు రిషి అజయ్ దాస్ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అదే విధంగా వివిధ మఠాధిపతులు కూడా వ్యతిరేకించడంతో తీవ్ర వివాదం చెలరేగింది. దీంతో రాజీనామా చేస్తున్నట్లు ఇన్ స్టా లో వీడియో పోస్ట్ చేసింది.

"మహామండలేశ్వర్ మమతా నంద్గిర్ అనే నేను నా పదవికి రాజీనామా చేస్తున్నాను. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతుండటం సరికాదు. 25 ఏండ్లుగా సాధ్విగా ఉన్నాను. ఉంటాను కూడా. మహామండలేశ్వర్ గౌరవం దక్కడం అంటే.. 25 ఏళ్లుగా స్విమ్మింగ్ నేర్చుకున్న తర్వాత పిల్లలకు నేర్పమని బాధ్యత ఇచ్చినట్లుగా భావిస్తాను. కానీ దీనిపై వివాదం చెలరేగడం బాలేదు. బాలీవుడ్ నుంచి 25 ఏళ్ల క్రితమే బయటికి వెళ్లిపోయాను. అందరికీ.. అన్నింటికీ దూరంగా ఉన్నాను. దీనిపై ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుకున్నారు. అయితే నేను మహా మండలేశ్వర్ గా బాధ్యతలు తీసుకోవడం కొందరికి ఇబ్బందిగా ఉన్నట్లుంది. వాళ్లు శంకరాచార్య లేదా ఇంకెవరైనా కావచ్చు. ఈ పదవులతో నేను కైలాసమో.. మానస సరోవరమో వెళ్లాలని లేదు. గత 25 ఏళ్లుగా ఎలా ఉన్నానో ఇప్పుడు అలాంటి ప్రపంచంలో ప్రశాంతంగా గడుపుతాను" అని ట్విట్టర్ పోస్ట్ ద్వారా తెలిపింది. మహా కుంభమేళాలో సన్యాసం తీసుకున్న అనంతరం మమతా కులకర్ణిని మహామండలేశ్వర్ ను చేస్తూ మహా మండలేశ్వర్ లక్ష్మీనారాయణ్ త్రిపాఠి నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత లక్ష్మీనారాయణ్ త్రిపాఠిని బహిష్కరిస్తున్నట్లు రిషి అజయ్ దాస్ ప్రకటించారు. అయితే రిషి అజయ్ దాస్ ను 2017లోనే బహిష్కరించారని, తనను బహిష్కరించడానికి అతనెవరని లక్ష్మీనారాయణ్ త్రిపాఠి అన్నారు. ఈ వివాదం ముదురుతుండటంతో ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మమతా కులకర్ణి ప్రకటించారు.

## కుళ్లిన కూరగాయలు.. కిచెన్‌లో బొద్దింకలు.. హైదరాబాద్‌లో బయటపడ్డ ఫేమస్ హోటళ్ల నిర్వాకం

**హైదరాబాద్ పెన్ పవర్:** వివిధ రకాల వంటకాలకు బ్రాండ్ అయిన హైదరాబాద్ లో రోజు రోజుకు ఆహార కల్తీ ఘటనలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఫుడ్ కల్తీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బిర్యానీలో బల్లి.. సాంబార్ లో బొద్దింక వంటి వార్తలు నిత్యం వినిపిస్తున్నాయి. ధనార్జనే లక్ష్యంగా కొందరు హోటళ్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన కూరగాయలు.. ఎక్స్ పైరీ ముగిసిన పదార్థాలతో వంటలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో బయట ఫుడ్ తినాలంటేనే నగరవాసులు జంకే పరిస్థితి తలెత్తింది. ఆహార కల్తీ ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు దూకుడు పెంచారు. నగరంలో నిత్యం ఏదో ఒక చోట తనిఖీలు చేయడంతో పాటు.. కస్టమర్ల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే అక్కడి వెళ్లి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం (ఫిబ్రవరి 10) హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు. రాజేంద్ర నగర్ లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్ లో అధికారులు చెక్ చేశారు.

తనిఖీల్లో భాగంగా.. ఈ రెండు హాటల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు.. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. ఏకంగా కిచెన్ లో బొద్దింకలు తిరుగుతుండటంతో చూసిన అధికారులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్లో గడువు ముగిసిన ఫుడ్ ఇన్గ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులిచ్చారు. ఇకపై ఇలాంటి మళ్లీ పునరావృతం అయితే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ఫుడ్ కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని వార్నింగ్ ఇచ్చారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.

## చిలుకూరు అర్చకులు రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

**హైదరాబాద్ పెన్ పవర్:**చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై అర్చకులు రంగరాజన్ కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఫోన్ నుండి రంగరాజన్ ను పరామర్శించారు ముఖ్యమంత్రి. అనంతరం దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ఇలాంటి దాడులను సహించేది లేదని, దాడికి పాల్పడింది ఎవరైనా ఉపేక్షించేది లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిపై ఆలస్యంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంపై సీఎం చర్చించారు. అయితే దాడి జరిగినప్పటి నుండీ పోలీసులు అందుబాటులో ఉండి దర్యాప్తు చేస్తున్నారన్నారని సీఎం కు రంగరాజన్ తెలిపారు. శుక్రవారం ( ఫిబ్రవరి 9, 2025 ) రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారు రాఘవరెడ్డి బ్యాచ్. దీనిపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశామని తెలిపారు పోలీసులు.రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని.. అందుకు నిరాకరించగా సదరు వ్యక్తుల తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని.. తనపైనా దాడి చేశారని రంగరాజన్ తెలిపారు. తమపై దాడికి పాల్పడ్డవారితో పాటు పరోక్షంగా వారికి సహకరించినవారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు రంగరాజన్.

## ఇన్ఫోసిస్‌లో ఇంత ఘోరమా.. ఎంత జాబ్ నుంచి తీసేస్తే మాత్రం.. మరీ ఇలానా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ దిగ్గజ కంపెనీల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మైసూర్ క్యాంపస్ లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ, ఉద్యోగులను తొలగించిన తీరు అత్యంత వివాదాస్పదంగా మారింది. 450 మంది ట్రైనీ ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించిన రోజే ఉన్నపళంగా క్యాంపస్ వదిలేసి వెళ్లాలని ఇన్ఫోసిస్ హుకుం జారీ చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఉద్యోగం కోల్పోయిన వారిలో మధ్యప్రదేశ్ కు చెందిన ఒక ఫిమేల్ ట్రైనీ కూడా ఉంది. ఫిబ్రవరి 7న ఇన్ఫోసిస్ ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. అదే రోజు ఆమెను మైసూర్ క్యాంపస్ వదిలి వెళ్లిపోవాల్సిందేనని ఇన్ఫోసిస్ స్పష్టం చేసింది. సాయంత్రం 6 గంటల లోపు క్యాంపస్ బయట ఉండాలని తేల్చి చెప్పింది. అయితే.. సుదూరం వెళ్లాల్సి ఉండటం, ఒంటరిగా వెళ్లాల్సి రావడంతో ఫిబ్రవరి 7న ఒక్క రాత్రి క్యాంపస్ లో ఉండేందుకు అనుమతించాలని, ఉదయాన్నే వెళ్లిపోతానని కన్నీళ్లు పెట్టుకుని మరీ ఈ యువతి బతిమాలింది. అయినా.. సరే ఇన్ఫోసిస్ యాజమాన్యం కనికరించలేదు. ఆమె మొర ఆలకించలేదు. ఉద్యోగం నుంచి తొలగించాక ఆమెకూ, సంస్థకు ఎలాంటి సంబంధం లేదని, మైసూర్ ఇన్ఫోసిస్ క్యాంపస్ లో ఉండటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని ఇన్ఫోసిస్ అఫిషియల్స్ ఆమెకు నిర్దాక్షిణ్యంగా చెప్పారు. ఈ యువతి పరిస్థితి మాత్రమే కాదు దాదాపు ఇన్ఫోసిస్ మైసూర్ క్యాంపస్ లో ఉద్యోగాలు కోల్పోయిన మిగిలిన ఫ్రెషర్స్.. అదేనండీ ట్రైనీ ఉద్యోగుల పరిస్థితి కూడా పాపం దాదాపు ఇలాంటిదే. ఉద్యోగాల నుంచి తొలగించిన రోజే ఉన్నపళంగా వెళ్లిపోవాల్సిందేనని చెప్పడంతో సొంతూళ్లకు చేరుకునేందుకు వీళ్లంతా నానా తిప్పలు పడ్డారు.

## సుప్రీంకోర్టులో కేటీఆర్ పిటిషన్...

# విచారణ వాయిదా!

### ఏడుగురు ఎమ్మెల్యేలను ప్రతివాదులుగా చేర్చిన కేటీఆర్

### అసెంబ్లీ కార్యదర్శి తరపున ముకుల్ రోహత్గి వాదనలు

### తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్ ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్ పై నిర్ణయం తీసుకోవడంలో అసెంబ్లీ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, మహిపాల్ రెడ్డి, ఎం.సంజయ్ కుమార్ లను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తన వాదనలు వినిపిస్తూ... స్పీకర్ నుంచి మరింత సమాచారం తీసుకోవడానికి కొంత సమయం కావాలని కోరారు. స్పీకర్ తో చర్చించి కోర్టుకు వివరాలను అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ... ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని, ఇంకెంత గడువు కావాలని ప్రశ్నించింది. అయితే, ముకుల్ రోహత్గి విన్నపంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

# అమెరికా బాటలో బ్రిటన్.. అక్రమవలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే వార్త చెప్పిన UK ప్రధాని




**హైదరాబాద్ పెన్ పవర్:** మెరికా ఫస్ట్ అన్నదే ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నినాదం. అమెరికా ఫలాలను దేశ పౌరులే అనుభవించాలన్నదే ఆయన విధానం. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లోనూ ట్రంప్ తన విధానాన్ని స్పష్టంగా వ్యక్తపరిచారు. తాను రెండోసారి అధికారంలోకి వస్తే.. దేశంలో అక్రమంగా నివసిస్తోన్న అక్రమ వలసదారులను మెడలు పట్టుకుని మరీ బయటకు గెంటేస్తానని సూటిగా చెప్పారు. అధ్యక్ష ఎన్నికల్లో రెండోసారి విజయం సాధించి అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్.. వచ్చి రాగానే తన మాట నిలబెట్టుకున్నాడు. అమెరికాలో నివసిస్తోన్న అక్రమ వలసదారులపై ఫోకస్ పెట్టాడు. అక్రమ వలసదారులు దేశంలో ఏ మూలన దాక్కున్న పట్టుకుని వారిని తిరిగి వాళ్ల సొంత దేశాలకు పంపండని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ ఆదేశాలతో అమెరికాలో అక్రమ వలసదారుల ఏరివేత కార్యక్రమం మొదలైంది. వివిధ దేశాల నుంచి వచ్చి అమెరికాలో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తించి తిరిగి వాళ్ల దేశానికి పంపిస్తున్నారు అధికారులు. మెక్సికో, భారత్ ఇతర దేశాలకు చెందిన అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో తిరిగి వాళ్ల సొంత దేశానికి పంపిస్తున్నారు. ట్రంప్ దూకుడు అమెరికాలో నివసిస్తోన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏ క్షణాన తమ పట్టుకుని బయటకు వెళ్లగొడతారోనని భయంతో బిక్క బిక్కుమంటూ గడుపుతున్నారు. అమెరికాలో అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ వేగంగా జరుగుతుండగానే.. మరో ప్రముఖ దేశం ఇల్లీగల్ ఇమ్మిగ్రేంట్స్‌పై ఫోకస్ పెట్టింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సోమవారం (ఫిబ్రవరి 10) అక్రమ వలసదారుల వెన్నులో వణుకు పుట్టే ట్వీట్ చేశారు. "యూకేకు అక్రమ వలసలు పెరిగాయి. చాలా మంది యూకేలో అక్రమంగా పని చేస్తున్నారు. దేశంలో పెరిగిపోయిన అక్రమ వలసదారులకు ముగింపు పలుకుతాం" అని యూకే కీర్ స్టార్మర్ చేసిన ట్వీట్ ప్రపంచ దేశాల్లో కొత్త చర్చకు దారి తీసింది. కీర్ స్టార్మర్ ట్వీట్‌తో అక్రమ వలసదారుల విషయంలో బ్రిటన్ కూడా అమెరికా బాటలో నడవబోతున్నట్లు తేటతెల్లమైంది. యూకే త్వరలోనే దేశంలో ఉన్న ఇల్లీగల్ మైగ్రెంట్స్‌ను గుర్తించి తిరిగి వారి సొంత దేశానికి పంపేందుకు రెడీ అయినట్లు అర్థమవుతోంది. దీంతో యూకేలో అక్రమంగా నివసిస్తోన్న వారి వెన్నులో వణుకు మొదలైంది. లక్షలు ఖర్చు చేసి ఇక్కడకి వస్తే.. ఇప్పుడు తిరిగి పంపితే తమ భవిష్యత్ ఏంటని బ్రిటన్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిలో భయం స్టార్ట్ అయ్యింది. బ్రిటన్‌లో చదువు, ఉద్యోగాల కోసం భారతీయులు పెద్ద ఎత్తున అక్కడికి వెళ్తారు. ప్రస్తుతం లక్షల సంఖ్యలో ఇండియన్స్ యూకేలో ఉన్నారు. వీరిలో చాలా మంది వీసా గడువు ముగియడం, ఇతరత్రా కారణాలతో అక్కడే అక్రమంగా ఉంటున్నారు. ఇప్పుడు బ్రిటన్ ప్రభుత్వం అక్రమ వలసదారులను తిరిగి పంపించాలని నిర్ణయం తీసుకోవడంతో వారిలో టెన్షన్ మొదలైంది.

# రూ.700కే అన్ లిమిటెడ్ పాప్ కార్న్: జనం ఎలా తీసుకెళ్లారో చూస్తే నవ్వులే నవ్వులు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** మల్టీప్లెక్స్‌లో పాప్ కార్న్ అంటేనే బంగారం ధరతో పోటీ పడుతుంది. 200 గ్రాముల పాప్‌కార్న్ 400 రూపాయలకు ఏ మాత్రం తక్కువ ఉండదు. అలాంటిది ఓ మల్టీప్లెక్స్ 700 రూపాయలకే అన్ లిమిటెడ్.. మీకు ఎంత కావాలంటే అంత పాప్ కార్న్ ఇస్తానని చెప్పింది.. ఈ ఆఫర్ గురించి తెలిశాక జనాలు ఏం చేశారో.. ఎంతెంత పాప్ కార్న్.. ఎలా తీసుకెళ్లారో తెలిస్తే అవాక్కవుతారు.. అమ్మో ఇలా కూడా పాప్ కార్న్ తీసుకెళతారా అని నవ్వుకుంటారు.. ఈ భలే భలే ఆఫర్ ఎక్కడో చూద్దాం. సౌదీ అరేబియాలో వీఓఎక్స్ సినిమాస్ అనే పేరుతో ఒక విలాసవంతమైన మల్టీప్లెక్స్ ఉంది. ఈ మల్టీప్లెక్స్ పాప్‌కార్న్‌పై బీభత్సమైన ఆఫర్ ప్రకటించింది. 30 రియాల్స్.. మన కరెన్సీలో 700 రూపాయలు చెల్లిస్తే అన్ లిమిటెడ్ పాప్ కార్న్ ఇస్తామని ఆఫర్ ఇచ్చింది. ఈ ఆఫర్ కారణంగా ఎన్నడూ సినిమా థియేటర్ మొఖం కూడా ఎరగని వాళ్లంతా ఈ మల్టీప్లెక్స్ పాప్ కార్న్ ఆఫర్‌కు టెంప్ట్ అయిపోయి %ఘుబంఱ ాాఘ్తిుఎఖు యాఃశ జఱఅవఖ్యం% మల్టీప్లెక్స్‌కు క్యూ కట్టారు. సినిమాలపై పెద్దగా ఆసక్తి లేని వాళ్లు కూడా అన్ లిమిటెడ్ పాప్ కార్న్ తినడమే కాకుండా తీసుకెళ్లొచ్చనే కారణంగా ఈ మల్టీప్లెక్స్‌లో కిక్కిరిసిపోయారు.

ఇక.. కొందరైతే అత్యుత్సాహంతో పెద్దపెద్ద నీళ్ల డ్రమ్ములు, ఇళ్లలో వండుకునే పాత్రలు, ప్లాస్టిక్ పాత్రలు తీసుకుని ఈ మల్టీప్లెక్స్ కు వచ్చేశారు. ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా టికెట్ కౌంటర్ దగ్గర సంగతేమో గానీ పాప్ కార్న్ కౌంటర్ దగ్గర మాత్రం జనాలు బారులుతీరారు. అయితే.. ఈ వీడియోపై ఇప్పటికీ ఉన్న డౌట్ ఏంటంటే.. ఇది సౌదీ అరేబియాలోని మల్టీప్లెక్సా.. కాదా అనే విషయంలో స్పష్టత లేదు. వీడియో అయితే ఫుల్ వైరల్ అయింది.

వాస్తవానికి సౌదీ అరేబియాలో ఒకప్పుడు సినిమాలను నిషేధించారు. 35 ఏళ్ల తర్వాత 2018లో సినిమాలపై నిషేధాన్ని సౌదీ ప్రభుత్వం ఎత్తివేసింది. అప్పటి నుంచి సౌదీ అరేబియాలోని ప్రజలు వినోదం కోసం సినిమా థియేటర్లకు వెళుతున్నారు. ఇప్పటికీ సౌదీలో పరిమిత సంఖ్యలోనే థియేటర్లు ఉన్నాయి.

# “కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?”.. మహిళా ఎమ్మెల్యేను సీఎం చేసే యోచనలో బీజేపీ అధిష్టానం..?




**హైదరాబాద్ పెన్ పవర్:** హస్తిన ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ.. కాబోయే సీఎం ఎవరనే విషయంలో ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో.. “కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?” అనే ప్రశ్నపై రోజుకొక పుకారు షికారు చేస్తున్న పరిస్థితి ఉంది. ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే ప్రశ్నపై తాజాగా జరుగుతున్న ప్రచారం ఏంటంటే.. ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠంపై బీజేపీ మహిళను కూర్చోబెట్టాలనే యోచనలో ఉందట. “ ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రిగా మహిళా ఎమ్మెల్యేకు అవకాశం” అని జాతీయ మీడియాలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది.ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గానూ బీజేపీ 48 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ 48 మందిలో నలుగురు మహిళా ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. నీలమ్ పహల్వాన్, రేఖా గుప్తా, పూనమ్ శర్మ, శిఖా రాయ్.. ఈ నలుగురూ బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచిన మహిళా ఎమ్మెల్యేలు. ఈ నలుగురు బీజేపీ మహిళా ఎమ్మెల్యేల్లో ఒకరికి ఢిల్లీ సీఎం స్థానంలో కూర్చునే అవకాశం దక్కనుందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. బీజేపీ నుంచి గెలిచిన ఈ మహిళా ఎమ్మెల్యేలు వివరాలు క్లుప్తంగా..

రేఖా గుప్తా షాలిమర్ బాగ్ స్థానం నుంచి పోటీ చేసి 68,200 ఓట్లను సొంతం చేసుకున్నారు. ఆప్ అభ్యర్థి బంధన కుమారిని ఓడించారు.

గ్రేటర్ కైలాష్ అసెంబ్లీ స్థానం నుంచి శిఖా రాయ్ పోటీ చేసి గెలిచారు. ఆమెకు మద్దతుగా 49,594 ఓట్లు పోలయ్యాయి. ఆప్ అభ్యర్థి సౌరబ్ భరద్వాజ్ పై ఆమె గెలుపొందారు.

పూనం శర్మ బీజేపీ అభ్యర్థిగా వాజిర్ పూర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి 54,721 ఓట్ల మద్దతు కూడగట్టుకుని విజయం సాధించారు. ఆప్ అభ్యర్థి రాజేష్ గుప్తాపై పోటీ చేసి గెలిచారు.

నీలమ్ పహల్వాన్ కు 1,01,708 ఓట్లు దక్కాయి. ఆప్ అభ్యర్థి తరుణ్ కుమార్ ను ఓడించి నజఫ్ గర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా నెగ్గారు.ఈ నలుగురు మహిళా ఎమ్మెల్యేల్లో ఒకరు ముఖ్యమంత్రి అనే ప్రచారం జరుగుతుంది. అంతేకాదు.. ఢిల్లీ ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ సామాజిక వర్గ సమీకరణలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందనే వాదన ఉంది.

షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎమ్మెల్యేకు ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిని అప్పగించే ఆప్షన్ ను కూడా బీజేపీ పరిశీలిస్తుందని ప్రచారం జరుగుతుంది. ఢిల్లీలో బీజేపీ నుంచి నలుగురు షెడ్యూల్డ్ క్యాస్ట్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. రాజ్ కుమార్ చౌహాన్(మంగోల్‌పురి), రవికాంత్ ఉజ్జయిన్(త్రిలోక్ పురి), రవీందర్ ఇంద్రజ్ సింగ్ (భావన), కైలాష్ గంగ్వాల్(మాదిపూర్) ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్యేలుగా గెలవడం గమనార్హం.

# ఢిల్లీలో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేస్తే 67 చోట్ల డిపాజిట్ గల్లంతు!

- 1998 నుంచి పదిహేనేళ్ల పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్
- 2013 లో ఆమ్ ఆద్మీ పార్టీలో ఘోర పరాజయం
- 2015 నుంచి ఎన్నికల్లో ఊసే లేకుండా పోయిన పార్టీ



**హైదరాబాద్ పెన్ పవర్:**గతంలో ఢిల్లీని పదిహేనేళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాజయం మూటగట్టుకుంది. మొత్తం 70 నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపగా.. కేవలం ముగ్గురికి మాత్రమే డిపాజిట్ దక్కింది. ఏకంగా 67 మంది కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. పార్టీ సీనియర్ షీలా దీక్షిత్ నేతృత్వంలో 1998 నుంచి మూడు టర్మ్ లు ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ పాలించింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంట్రీతో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రాభవం కోల్పోయింది. కేవలం ఎనిమిది సీట్లకు పరిమితమైంది. ఆ తర్వాత 2015 లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసిన ఒక్క అభ్యర్థి కూడా గెలవలేదు. 2020 ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఖాతా తెరవలేదు. వరుసగా మూడుసార్లు ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. ఆ తర్వాత వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సున్నాకే పరిమితమైంది. తాజా ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత దీనస్థితికి చేరుకుంది. పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు.

ఈ నెల 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 నియోజకవర్గాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీపడగా.. 555 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 67 మంది ఉండడం గమనార్హం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇంత దారుణంగా ఓడిపోవడం అందర్నీ షాక్ కు గురిచేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులంతా డిపాజిట్ దక్కించుకోవడం విశేషం. నియోజకవర్గంలో పోలైన ఓట్లలో కనీసం ఆరో వంతు ఓట్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థులు దక్కించుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ దీనస్థితిని వెల్లడిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దాడికి గురైన చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడిని పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పై కొందరు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రంగరాజన్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. బీఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కౌశిక్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ తదితరులతో కలిసి రంగరాజన్ నివాసానికి కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రంగరాజన్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ అజెండాతో ఈ దారుణానికి ఒడిగట్టినా... వారిని ఉక్కుపాదంతో అణచివేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని చెప్పారు. భగవంతుడి సేవలో ఉండే రంగరాజన్ కే ఇలాంటి పరిస్థితి ఎదురైతే... రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. స్వామివారి సేవలో ఉండే కుటుంబాన్ని అవమానించడమంటే... దేవుడిని అవమానించినట్టేనని చెప్పారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రంగరాజన్ కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలని అన్నారు.

## హైదరాబాద్ ఆసుపత్రిలో మృతదేహానికి చికిత్స వార్తలు.. స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ

మదీనాగూడలోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఘటన

మృతదేహానికి రెండు రోజులుగా చికిత్స చేస్తున్నట్లు వార్తలు

మంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రిలో తనిఖీలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని మదీనాగూడలో ఒక ఆసుపత్రిలో రెండు రోజులపాటు మృతదేహానికి చికిత్స చేశారన్న ఘటనపై తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధార్థ ఆసుపత్రిలో రెండు రోజులపాటు మృతదేహానికి చికిత్స చేసినట్లు మీడియాలో కథనాలు రావడంతో మంత్రి స్పందించారు. ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

# ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ



హైదరాబాద్ పెన్ పవర్: ప్రధాన మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో ఆయన పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాబోయే కొన్ని రోజులు తాను ఫ్రాన్స్, అమెరికాలో ఉంటానని చెప్పారు. ఫ్రాన్స్ లో జరిగే ఏఐ యాక్షన్ సమ్మిట్లో పాల్గొంటానని పేర్కొన్నారు. ఇండియా-ఫ్రాన్స్ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ తో చర్చలు జరుపుతానని వెల్లడించారు. మార్సెల్లెలో కాన్సులేట్ ను కూడా ప్రారంభించనున్నట్లు కూడా తెలిపారు.

# పేటీఎం యాప్ లో మరో కొత్త సర్వీస్.. ఇకపై అగోడా హెూటల్ బుకింగ్స్ కూడా చేసుకోవచ్చు!




హైదరాబాద్ పెన్ పవర్: పేటీఎం యాప్ లో మరో కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. ఈ యాప్ లో ఇకపై హెూటల్ బుకింగ్ సేవలు కూడా పొందవచ్చు. దీనికోసం పేటీఎం బ్రాండ్పై సేవలు అందిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ డిజిటల్స్... ఆన్లైన్ ట్రావెల్ ప్లాట్ఫామ్ అగోడాతో ఒప్పందం చేసుకుంది. భారత్ తో సహా ఇతర దేశాల్లోని హెూటళ్ల బుకింగ్ ఆప్షన్ ను తన యాప్ ద్వారా అందించనుంది. ఇక ఇప్పటికే పేటీఎం ట్రావెల్ ద్వారా విమానం, రైలు, బస్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. పేటీఎం ట్రావెల్ లో హెూటల్ బుకింగ్ ఆప్షన్ ను తీసుకురావడం కీలక ముందడుగు అని పేటీఎం ట్రావెల్ సీఈఓ వికాశ్ జలాన్ తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా సమగ్ర సేవలు అందించే సంస్థగా అవతారించామని ఆయన పేర్కొన్నారు. అటు పేటీఎంలో హెూటల్ బుకింగ్ ఆప్షన్ ద్వారా టూరిస్టులకు ఇకపై హెూటల్ బుకింగ్ అనేది మరింత సులభతరం అవుతుందని అగోడా అధికారి డామియన్ పీచ్ చెప్పారు.

# బీసీ మంత్రం.. అన్ని పార్టీలదీ అదే తంత్రం..

హైదరాబాద్ పెన్ పవర్: కులగణనపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అసలు కేటీఆర్ ఆ పార్టీకి సంబంధించిన నేతలు ముఖ్యంగా ఆయన కుటుంబమే సర్వేలో పాల్గొనకుండా, కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఎలా చెబుతారని, రీ సర్వే చేయమని ఎందుకు అడుగుతున్నారని. ఇదంతా కుట్ర చేసే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు అన్నారు. కావాలనే రాజకీయం చేస్తున్నారే తప్ప కులగణనలో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు.

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎక్కడా కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, పూర్తి స్థాయిలో లక్ష మందికి పైగా సిబ్బందిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయంగా సర్వే చేశామంటూ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. తదనుగుణంగా పథకాలు, రిజర్వేషన్లు ఉంటాయని.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, ఇవాళ ఎందుకు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. కులగణనపై బీజేపీకి మాట్లాడే అర్హత లేదని అంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటి వరకు కులగణనకు సంబంధించి సర్వే చేవారా.. బీసీలకు న్యాయం చేశారా.. మరి ఇవాళ బీసీల గురించి బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.కాగా బీసీలతో సమావేశం నిర్వహించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ చాలా విషయాల గురించి చర్చించామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులగణన సర్వే నివేదిక ఓ చిత్తు కాగితంతో సమానమని అన్నారు. బీసీ డిక్లరేషన్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్. ఇప్పుడు పార్టీపరంగా బీసీలకు 42 శాతం ఇస్తామనడం తగదన్నారు. ఖచ్చితంగా ఆ రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనంటూ కేటీఆర్ అన్నారు. అలాగే శాస్త్రీయత లేదని, సర్వేకు సంబంధించి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు.బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అసలు కేటీఆర్, ఆ పార్టీకి సంబంధించిన నేతలు ముఖ్యంగా ఆయన కుటుంబమే సర్వేలో పాల్గొనకుండా.. కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఎలా చెబుతారని, రీ సర్వే చేయమని ఎందుకు అడుగుతున్నారని.. ఇదంతా కుట్ర చేసే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు అన్నారు. కావాలనే రాజకీయం చేస్తున్నారే తప్ప, కులగణనలో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. 42 శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇచ్చినమాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని హరీష్ రావు డిమాండ్ చేశారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది ఒకే విధానంగా కనిపిస్తోందని.. గతం నుంచి ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని. ఆ రెండు పార్టీలు కలిసే వెళ తున్నాయని.. బీసీల్లో ముస్లింలను చేర్చే ప్రయత్నం చేసి. ఇక్కడ బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై తాము కూడా ఉద్యమిస్తామని చెబుతున్నారు.దీనిపై భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఎక్కడైతే ప్రకటించిందో ఆదే ప్రాంతంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సభకు కేసీఆర్ కూడా హాజరవుతారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అలాగే కులగణన సర్వే అంశం, ప్రజలకు అందున్న పథకాల గురించి తదనుగుణంగా చేయబోయే పథకాలు తదితర అంశాలపై సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అలాగే బీజేపీ కూడా ఉద్యమిస్తామని చెబుతోంది పార్టీల పోటా పోటీ సభలతో రాష్ట్రంతో రాజకీయం వేడెక్కింది.

# శాంతి భద్రతలు అదుపు తప్పాయి....

హైదరాబాద్ పెన్ పవర్:
చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అర్చకులు రంగరాజన్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలుస్తోంది. వీడియోలు, ఫొటోలు ఆధారాలున్నా నిందితులపై ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ క్రమంలో చిలుకూరు బాలాజీ ఆలయానికి కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు బీఆర్ఎస్ నేతల బృందం వెళ్లింది. దాడికి గురైన చిలుకూరు ఆలయ అర్చకులు రంగరాజన్‌ను బీఆర్ఎస్ నేత కేటీఆర్ పరామర్శించారు. రంగరాజన్ ను పరామర్శించిన వారిలో కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఉన్నారు.అసలేం జరిగిందని కేటీఆర్ అర్చకుడు రంగరాజన్‌ను అడిగి తెలుసుకున్నారు. కొందరు వ్యక్తులు వచ్చి తమది రాజరాజ్యం అని అందులో చేరాలని, సైన్యం అందించాలని బెదిరింపులకు పాల్పడినట్లు కేటీఆర్ కు ఆయన తెలిపారు. వీరరాఘవరెడ్డి చెప్పిన దానికి తాను అంగీకరించకపోవడంతో తనపై ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగిందని రంగరాజన్ తెలిపారు. 'చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఎన్నో ఏళ్ల నుంచి ఆలయంలో సేవలు అందిస్తున్నారు. అలాంటి వ్యక్తిపై దాడికి పాల్పడటం నీచమైన, దుర్మార్గమైన కార్యక్రమం. రంగరాజన్‌పై జరిగిన దాడి తెలంగాణలో శాంతి భద్రతలు ఉన్నాయా అని ప్రజలకు తెలిసేలా చేసింది. దాడికి పాల్పడింది ఎవరైనా, వారు ఏ జెండా పట్టుకున్నా.. వారి వెనుక ఎవరున్నా అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. సౌందరరాజన్ గారి తనయుడు రంగరాజన్ నిత్యం దైవసేవలో పాల్గొంటారు. దేవుడికి పూజలు చేసే వారి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆందోళన మొదలైంది. దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని' కేటీఆర్ డిమాండ్ చేశారు.

**రంగరాజన్‌పై దాడి చేసిన వీరరాఘవరెడ్డి అరెస్ట్**

ఇక్ష్వాకు వంశం వారసులుగా ప్రకటించుకుని ప్రకటించుకున్న వీరరాఘవరెడ్డిచిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేయడం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయింది. ఓ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకున్న వీరరాఘవరెడ్డి రామరాజ్యం ఏర్పాటు అంటూ గట్టిగానే ప్రచారం చేసుకుంటున్నాడు. తన అనుచరులతో కలిసి చిలుకూరు బాలాజీ ఆలయానికి శుక్రవారం ఉదయం వీరరాఘవరెడ్డి వచ్చాడు. ఆలయ పూజారి రంగరాజన్‌తో మాట్లాడాలని పిలిచి.. రామరాజ్య స్థాపనకు ఆయన చేసిన ప్రతిపాదనను రంగరాజన్ తిరస్కరించారు. దాంతో ఆవేశానికి లోనైన వీరరాఘవరెడ్డి, అతడి అనుచరులు రంగరాజన్ పై దాడి చేయగా, అర్చకుడి కన్నుకు తీవ్ర గాయమైంది. రంగరాజన్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వీరరాఘవరెడ్డిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. అతడి అనుచరుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.వీసా బాలాజీగా పేరుగాంచిన చిలుకూరు బాలాజీ ఆలయాన్ని దర్శించుకునే వారికి ప్రధాన అర్చకులు రంగరాజన్ సుపరిచితులే. భక్తులకు విలువైన సూచనలు, సలహాలు ఇస్తూ వారి చేత గోవింద నామాలు స్మరించచేసే రంగరాజన్ పై దాడి జరగడాన్ని హిందువులు భరించలేకపోతున్నారు. వీరరాఘవరెడ్డి, అతడి అనుచరులు పలు ఆలయాలకు వెళ్లి తాను ఇక్ష్వాకు వంశస్థుడినని, రామరాజ్యం స్థాపనకు తనకు సైన్యం కావాలని డిమాండ్ చేస్తుంటారు. గతంలో అతడిపై కేసులు నమోదు కావడంతో పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు